# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 27 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 27-4-2025 | వెల : రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# మిషన్ రెడీ

పాక్‌కు భారత ఆర్మీ స్ట్రాంగ్ మెసేజ్

శ్రీనగర్::ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) పెహల్‌గామ్ ఉగ్రదాడి తో భారత్ – పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత ఆర్మీ బలమైన సందేశాన్ని పంపింది. 'సిద్ధంగా.. అప్రమత్తంగా ఉన్నాం' అంటూ వీడియోను ఎక్స్‌లో పంచుకుంది. 'మిషన్ రెడీ.. ఎప్పుడైనా, ఎక్కడైనా,

-మిగతా 2 లో



# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

-తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు

-సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

వరంగల్, :ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు.

-మిగతా 2 లో



# పెహల్‌గామ్ దాడి మా పని కాదు..

- మా వ్యవస్థల్ని భారత్ హ్యాక్ చేసింది..
- ఉగ్రసంస్థ సంచలన ప్రకటన

శ్రీనగర్: పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై ఉగ్రసంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' సంచలన ప్రకటన చేసింది. మొదట ఈ దాడి తమ పనే అని ప్రకటించుకున్న ఆర్‌టీఎఫ్ . ఇప్పుడు మాట మార్చింది. పెహల్‌గామ్‌లో పర్యాటకులపై దాడి తమ పని కాదని తెలిపింది. ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల చేసింది.

-మిగతా 2 లో


## అన్ని వర్గాల ఆకాంక్షలు

# నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్, :ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు.

-మిగతా 2 లో






# బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి

పదిమంది సైనికుల దుర్మరణం

ఇస్లామాబాద్, బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) ఉగ్రవాదులు మరోసారి పాకిస్థాన్ ఆర్మీపై దాడికి తెగబడ్డారు. పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌పై బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ చేసిన దాడిలో 10 మంది సైనికులు మృతి చెందినట్లు- సమాచారం. ఈ దాడిలో ఆర్మీ కాన్వాయ్‌లోని

-మిగతా 2 లో


# కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

- ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?

ములుగు :ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)

: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే

-మిగతా 2 లో





# యువత రాజకీయాల్లోకి రావాలి

- విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం తదితరులు

హైదరాబాద్, :ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు.హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో

-మిగతా 2 లో

## ఐపీఎల్ సందర్భంగా రాష్ట్రంలో జోరుగా


# క్రికెట్ బెట్టింగ్ దందా..

- ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే క్రికెట్ బెట్టింగ్‌లు.. ఇప్పుడు పల్లెలకూ పాకాయి.
- బుకీల చేతుల్లో చిక్కి యువత బలి
- తూతూ మంత్రంగా పోలీసుల చర్యలు
- అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి మరీ బెట్టింగ్ ఆడిస్తున్న బుకీలు
- పకడ్బందీగా ప్రామిసరీ నోట్లు బాండ్లు రాయించుకుంటున్న ముఠా

తెరవెనుక సినీ, రాజకీయ ప్రముఖులు !

హైదరాబాద్,ఏప్రిల్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) ఐపీఎల్ సీజన్ మొదలు కావడంతో దేశమంతా క్రికెట్ అభిమానులు ఊగిపోతున్నారు. సాయంత్రం అయిందంటే చాలు టీవీలకు అతుక్కుపోతున్నారు. అభిమాన ఆటగాడు ఫోర్లు, సిక్సులు బాదితే కేరింతలు కొడుతున్నారు. జట్టు గెలిస్తే సంబరాలు చేసుకుంటున్నారు. అభిమానుల సంబరాలు ఇలా ఉంటే, ఇంకో వైపు ఇదే అదునుగా రాష్ట్రంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఒకే రోజు 5 ముఠాలు పట్టుబడడం వీరి ఆగడాలకు అద్దం

-మిగతా 6 లో





# యువత రాజకీయాల్లోకి రావాలి

(మొదటి తరువాయి)

కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శు భాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

(మొదటి తరువాయి)

దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## పెహల్‌గామ్ దాడి మా పని కాదు..

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది.తమ వ్యవస్థ భారత్ హ్యాక్ చేసినట్లు ప్రకటనలో ఆరోపించింది. 'పెహల్‌గామ్ ఘటనలో మా ప్రమేయం లేదు. ఈ చర్యను టీఆర్ఎఫ్‌కు ఆపాదించడం తొందరపాటు చర్యే అవుతుంది. ఇంతకు ముందు వచ్చిన ప్రకటనతో కూడా మాకు సంబంధం లేదు. భారత్ మా వ్యవస్థల్ని హ్యాక్ చేసి ఆ మెసేజ్ పోస్ట్ చేసింది. ఇది భారత సైబర్-ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌ల పని. దీనిపై మేము పూర్తి దర్యాప్తు చేస్తున్నాం. రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ ఇలా చేయడం ఇదేమీ తొలిసారి కాదు' అంటూ ఆరోపించింది. మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్‌లో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి తమ పనే అని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఇప్పుడు మాత్రం మాట మారుస్తూ.. భారత్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక

**25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా**
**-భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు**
**-కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి**
**-కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కేటీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొకబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మిషన్ రెడీ

(మొదటి తరువాయి)

ఎలాగైనా. దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడూ సిద్ధంగానే..' అంటూ జవాన్ల విన్యాసాలకు సంబంధించిన వీడియోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వీడియో చూస్తుంటే పాక్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్‌లో ఆర్మీ దుస్తుల్లో అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ నరమేధంలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై భారత్ ఆగ్రహంతో ఉంది. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు పాల్పడిన వారికి కలలో కూడా ఊహించని రీతిలో శిక్ష ఉంటుందంటూ ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి తోడు.. ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వద్ద దాయాదిదేశం కవ్వింపులకు పాల్పడుతోంది. భారత సైనికులపై కాల్పులు జరుపుతోంది. అయితే వాటిని భారత ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్ -పాక్ మధ్య యుద్ధం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ అంచనాలు వెలువడుతున్నాయి. అయితే, భారత్ మాత్రం ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. దీంతో దాయాది దేశంపై భారత్ ఏ రకంగా ప్రతీకారం తీర్చుకోబోతోందన్న ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు భారత ఆర్మీ పెట్టిన పోస్ట్ ఈ ఆసక్తిని మరింత పెంచినట్లైంది.

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి

(మొదటి తరువాయి)

ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇది బలూచ్ విప్లవకారుల యుద్ధం అని ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోని బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయంగా విడుదల చేసింది. ఈ వీడియోలో పేలుళ్ళ, కాల్పుల శబ్దాలు, ధ్వంసమైన పాక్ ఆర్మీ వాహనాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే బిఎల్ఎ వెల్లడించింది. పాక్ ఆర్మీకి ఇకపై భద్రత ఉండదు అని.. తమ హక్కుల కోసం చివరిదాక పోరాడుతామని బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ ప్రకటించారు. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఈ దాడిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

(మొదటి తరువాయి)

శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఉగ్రవాద పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలి.

**-జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పహెల్గాం మృతులకు నివాళి.**

**జగిత్యాల ఏప్రిల్ 26 :ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలుచేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుదులైన అమాయక యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ శనివారం జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్య కైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భీమనాతిని ఉమాదేవి, మీనాక్షి, సింగం పద్మ, మాధవి, లక్ష్మి, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం -2025 ఏప్రిల్ 27, ఆదివారం



మాసం: చైత్రమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి: చతుర్దశి - ఉదయం 6:12 వరకు, అనంతరం అమావాస్య ప్రారంభం
నక్షత్రం: రేవతి - ఉదయం 5:12 వరకు, అనంతరం అశ్విని
ఋతువు: వసంత ఋతువు
అయనం: ఉత్తరాయణం

**సూర్యోదయం - సూర్యాస్తమయం**

సూర్యోదయం: ఉదయం 5:55 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:32 PM

**చంద్రోదయం - చంద్రాస్తమయం**

చంద్రోదయం: తెల్లవారుజామున 5:18 AM
చంద్రాస్తమయం: సాయంత్రం 5:12 PM

**శుభ సమయాలు**

అమృతకాలం: రాత్రి 12:45 AM నుండి 2:15 AM వరకు (తేదీ మారిన తర్వాత)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 AM నుండి 12:39 PM వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 AM నుండి 5:06 AM వరకు

**అశుభ సమయాలు**

రాహుకాలం: సాయంత్రం 4:57 PM నుండి 6:32 PM వరకు
యమగండం: మధ్యాహ్నం 12:17 PM నుండి 1:52 PM వరకు
దుర్ముహూర్తం: ఉదయం 5:55 AM నుండి 6:45 AM వరకు & సాయంత్రం 4:10 PM నుండి 5:01 PM వరకు
వర్జ్యం: సాయంత్రం 5:03 PM నుండి 6:28 PM వరకు


# భూ భారతి తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**షాద్ నగర్, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టంపై కొత్తూర్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో కలెక్టర్, భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ...భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా, పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత తహసీల్దార్, ఎంపిడివో, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయదారులకు పనిముట్లను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొందుర్గ్,చౌదర్ గూడెం మండలాల రైతులకు సబ్సిడీ పై మంజూరైన 14 యూనిట్ల తైవాన్ పవర్ స్ప్రియర్ పంపులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రాజరత్నం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కొందుర్గ్ మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,బాలరాజు గౌడ్,కరుణాకర్, ఇబ్రహీం,చౌదరి గూడ మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి భారీ విరాళం...

**–చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి 27 లక్షల రూపాయలు విరాళం...**
**–అభినందించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు గ్రామస్థులు.**






**నందిగామ, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి రియల్ ఎస్టేట్ వ్యాపార వేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి రూ : 27 లక్షల భారీ విరాళాన్ని చెక్ ద్వారా గ్రామ ప్రజలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హనుమంతుని జీవితమే మానవాళికి ఆదర్శమని.. హనుమంతుని దేవాలయం నిర్మాణమవుతున్న మందిరమే స్వాభిమాన సంకేతమని సర్వోత్తం రెడ్డి పేర్కొన్నారు. దేవలయానికి నిధి సమర్పణలో భాగంగా చేగూర్ గ్రామ ప్రజలకు స్వయంగా చెక్ అందజేయడం జరిగిందని వివరించారు. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సమర్పణ చేసే అదృష్టం నాకు రావడం పూర్వజన్మ సుకృతమేనని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో అంజం గౌడ్ , రాజు గౌడ్ , మంకల శ్రీశైలం , ఆవుల శివ , పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , అన్నారం నర్సింహా, పబ్బే రవితేజ , వెంకట్ చారి , నరేష్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**-వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ కుమార్.**



**వనపర్తి ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సహకారంతో శనివారం జిల్లా కోర్టు భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందనీ వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ చెప్పారు. ఉదయం నుండే ప్రారంభమైన శిబిరం హైదరాబాద్ నుండి యశోద ఆసుపత్రి నుండి అన్ని విభాగాలవైద్యులు వచ్చారు. అన్ని విభాగాలకు చెందిన వైద్యులు శిబిరానికి వచ్చిన వారికి వైద్యం అందించారు. శిబిరానికి న్యాయవాదులు, న్యాయవాదుల కుటుంబానికి చెందిన సభ్యులు, జిల్లా న్యాయమూర్తులు పాల్గొని డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించు కున్నారు. జిల్లా కోర్టులో ఉండే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పోలీసుల వారి కుటుంబ సభ్యులు, ఇతర సభ్యులు కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె సంబంధిత, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రోఎంటరాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, నెఫ్రాలజీ, కంటి స్క్రీనింగ్, డెంటల్, చెవి ముక్కు గొంతు, సంబంధించిన డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్యం అందించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ శిబిరానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కార్యవర్గ సభ్యుడు ఎండి నిరంజన్ బాబా, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు దగ్గర ఉండి వైద్య శిబిరానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసి సహకారము అందించారు.

## మృతుల కుటుంబాలకు జెనిగల మహేష్ యాదవ్ చేయూత



**కడ్తాల్, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్ తమ వ్యక్తిగతంగా మూడు కుటుంబాలకు రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సాయం కల్వకుర్తి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా ఎక్కయిపల్లి గ్రామంలో జరిగిన సంఘటనలో ప్రస్ఫుటమైంది. ఈర్లపల్లి రోషమ్మ భర్త బాలయ్య అనారోగ్యంతో మరణించగా, మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5,000 అందజేశారు. అలాగే, రమావత్ అంజి యొక్క తల్లి అనారోగ్యంతో మరణించడంతో, ఆ కుటుంబానికి కూడా రూ.5,000 ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎండి ఉస్మాన్ భార్య మరణించిన కుటుంబానికి మరో రూ.5,000 అందజేశారు. ఈ విధంగా మూడు కుటుంబాలకు 5000 చొప్పున మొత్తం రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామంలో ఏ ఆపద వచ్చినా తన సహాయాన్ని అందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోయిఎన్, ఈర్లపల్లి సింహాద్రి, నవీన్, శ్రీను, నరసింహ, అశోక్, సురేష్, నేనావత్ మల్లేష్, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది రహీం ను పరామర్శించిన

**– టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా**



**భువనగిరి,ఏప్రిల్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్, ఎం ఏ రహీం తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం ప్రముఖ న్యాయవాది, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం ఎ రహీం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ విడిచి వెళ్లండి

**పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు**

హైదరాబాద్, **ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

## ఆస్తికోసం తల్లిదండ్రుల దారుణహత్య

**విజయనగరం ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను దారుణంగా హత్య చేశాడు ఒక వ్యక్తి. ఈ దారుణ ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపూరికల్లాలులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తన తల్లిదండ్రులు ఆస్తిలో చెల్లికి వాటా ఇవ్వడంతో రాజశేఖర్ అనే వ్యక్తి వారిపై కక్ష పెంచుకున్నాడు. ఈ విషయంపై కుమారుడితో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. కుమార్తెకు ఇచ్చిన భూమిని చదును చేస్తుండగా తనను అడ్డుకోవడంతో తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం అప్పలనాయుడు (55), జయ (45)లను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## తెలంగాణలో కె.సి.ఆర్ ప్రస్థానం ఒక చారిత్రాత్మక ఘట్టం

-బి.ఆర్.ఎస్ శ్రేణులకు,ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు

-బి.ఆర్.ఎస్ ఈ సభతో రాజకీయ పెనుమార్పులకు నాంది పలుకుతుంది

-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



**వనపర్తి,ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ప్రజలకు,బి.ఆర్.ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి,ఆగ్రహం వెలిబుచ్చుతున్నారని కాంగ్రెస్ తిరోగమన చర్యల వల్ల అభివృద్ధి వెనకపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజలు మళ్ళీ కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని వారి దిశ నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారతదేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రజతోత్సవ సభకుతరలివస్తున్న ప్రజలకు,శ్రేణులకుఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ద

## యాదాద్రి జిల్లాలో దొంగల హల్చల్..





**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యాదాద్రి భువనగిరి జిల్లాలో తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఒకే రోజు ఆలేరు, మోటకొండూరు మండలాలలో చోరీ చేశారు. ఆలేరులోని కాశీనాథ బంగారం షాపులో 1.5 కేజీల వెండి, అరతులం బంగారం చోరీ చేశారు. ఆలేరు మండలం కొల్లూరులో 2 ఇండ్లలో చోరీ చేసి సుమారు రూ.30 వేల నగదు దొంగిలించారు. మోటకొండూరు మండలం మాటూరులో 7 ఇండ్లలో చోరీ కాగా.. సుమారు రూ.2 లక్షల నగదు, 115 తులాల వెండి దొంగిలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.2లక్షల 50 వేల ఎల్‌ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

-కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు



**వనపర్తి,ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తికి చెందిన బాధితురాలు హాజీరాబేగం కు శనివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో రూ. 2 లక్షల 50 వేల విలువగల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు.అనారోగ్యంతో బాధపడే తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిపోవడంలేదని హాజీరా బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వం తరఫున వారికి రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్‌ఓసీ చెక్కును మంజూరు చేయించారు.తమ ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని మెనుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్‌ఓసీని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

-రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం: టీపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్




**ఆమనగల్లు,ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండల చింతలపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 75 సంవత్సరాల రాజ్యాంగ అమలులోకి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పేద, బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, మండల మర్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, టౌన్ అధ్యక్షులు మనయ్యా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ జంగయ్య, మండల నాయకులు ధ్యసాని బాల్ రెడ్డి, కొప్పు సుదర్శన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లి గౌరారంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సమీక్ష



**ఆమనగల్లు, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గం ఆకుతోటపల్లి గౌరారంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం పనులను జిల్లా పరిషత్ సీఈవో, స్పెషల్ ఆఫీసర్ శ్రీ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా సమీక్షించిన ఆయన, వెరిఫికేషన్ ఆఫీసర్ అభిషేక్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని నాణ్యతను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. ప్రతి లబ్ధిదారుడికి నిబంధనల మేరకు మంజూరైన ఇండ్లు పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. పరిశీలన కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈదమయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పథకానికి సంబంధించిన సమాచారం గ్రామస్తులకు సమగ్రంగా తెలియజేయాలని, గ్రామస్థాయి కమిటీలు సమర్థంగా పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు



**వెల్దండ, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే చదువులో చురుకుగా ఉన్న భూపతిరెడ్డి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన వయసు 77 సంవత్సరాలు వచ్చినప్పటికీ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఆయన దినచర్యగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ప్రజలతో ఉన్న అనుబంధం, కార్యకర్తల పట్ల చూపే శ్రద్ధ, గ్రామాభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్, శిష్పాల్ రెడ్డి, పర్వత రెడ్డి, తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్, కిష్టాలు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎక్స్‌పో-2025 వేదికగా తెలంగాణ వ్యవసాయ విధానాల ప్రదర్శన



**హైదరాబాద్,ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జపాన్‌లోని ఒసాకా నగరంలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పో-2025 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ పథకాలపై ఈ వేదికపై విశదంగా చర్చించారు.

వేదికపై ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రపంచ దృష్టికి తీసుకువచ్చారు.

అందులో భాగంగా:

-రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ

-రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సాయం

-సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్

**వంటి కీలక చర్యలను వివరించారు.**

అలాగే వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణపై ప్రత్యేక దృష్టి సారించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్టల పంపిణీ వంటి చర్యలు చేపట్టడమ ద్వారా వ్యవసాయ వ్యయాలను తగ్గిస్తూ దిగుబడులు పెంచే విధానాన్ని ప్రపంచ వేదికపై ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ రంగ ప్రగతిని, రైతు సంక్షేమానికి ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యతను విదేశీ ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రశంసించినట్టు అధికారులు వెల్లడించారు.

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

-తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** :ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

# తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు





**వెల్దండ, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక హాల్లో తెలంగాణ భూభారతి (భూమి హక్కుల రికార్డు) చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అమరేందర్, ఆర్డీవో శీను నాయక్, ఎమ్మార్వో కార్తీక్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్, వ్యవసాయ అధికారి శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీను మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన మార్పులు తీసుకువచ్చిందని వివరించారు. గత ప్రభుత్వాల్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు, భూ యజమానులకు అధికారం కల్పించేందుకు ఈ చట్టం రూపొందించబడిందని చెప్పారు. జాయింట్ కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ, భూముల సర్వే మ్యాప్ తయారీ, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూమి హక్కుల రికార్డుల సవరణ వంటి అంశాలను చట్టంలో పొందుపరిచినట్లు వివరించారు. భూమి హక్కుల రికార్డుల సవరణకు, భూమి యజమానులకు పాస్ పుస్తకాలు జారీ చేయడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




**వెల్దండ, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అజిలాపూర్ కుందారం తండాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మరియు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఏఐసీసీ పిలుపు మేరకు వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, దేశ స్వతంత్రం కోసం అనేక శాంతి మార్గాల్లో ఉద్యమాలు చేపట్టి, పేద మరియు మధ్యతరగతి వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను అమలు చేసిందని వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేశారని, దేశ సమగ్రత కోసం సామాజిక న్యాయాన్ని పాటించి, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. నాయకులు బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలను విమర్శిస్తూ, మతం మరియు ప్రాంతీయ భావజాలంతో ప్రజలను విభజించి, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను నిలుపుదల చేయడంలో ఈ పార్టీలు విఫలమయ్యాయని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కెళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ, మల్లేష్ గౌడ్, సర్పంచ్ లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శీను, గ్రామ పార్టీ అధ్యక్షులు పల్సర్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగారెడ్డి, చిట్టయ్య, జంగయ్య, నిరంజన్, మల్లేష్, సుదర్శన్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# హర్యానాలో దారుణ ఘటన

## చిన్నారిని చంపి..తల్లిపై సామూహిక అత్యాచారం



**చండీగఢ్ ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు-ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# పాకిస్తాన్ దిష్టి బొమ్మ దగ్ధం

## - ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ నిరసన

**ఆమనగల్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులర్పించేందుకు ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రవాద ఘటన పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించి, మరణించిన వారికి శాంతి చేకూరాలని కోరారు. ఈ దాడి పాకిస్తాన్ మద్దతుతో పన్నిన కుట్ర అని, ఉగ్రవాదులను మరియు ఉగ్రవాద సంస్థలను వెంటనే ఏరిపారేయాలని డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్,



పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు పసుపుల మానయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ్ రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అశోక్, సేవా దల్ అధ్యక్షులు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు జాంగిర్ అలీ, చందోజి, మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, అనిల్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆకాష్ గౌడ్, సాయిరాం, సందీప్, రమేష్, దేవరశెట్టి మహేష్, రామకృష్ణ, రాజు నాయక్, శివ, నరేష్, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ నుంచి విమాన టిక్కెట్లు రద్దు

## వెనక్కి వచ్చేస్తున్న పర్యాటకులు



**శ్రీనగర్, ఏప్రిల్25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కశ్మీర్ పర్యాటకం ఒక్క దెబ్బకు కుదేలవుతుంది. పహల్గావ్ ఘటనతో టూరిస్టులు వెనక్కి తగ్గుతున్నారు. కశ్మీర్ హోటళ్ళ నుంచి ఫ్యూచర్ క్రెడిట్ అవకాశాలు ఇచ్చాయి. ఇప్పుడు బుక్ చేసుకున్నవి వచ్చే సీజన్ వరకూ రిజర్వులో ఉంచుకునే అవకాశం కల్పించాయి. విమాన టికెట్లు రద్దు చేసుకుంటే మొత్తం సొమ్మును విమానయాన సంస్థలు తిరిగి ఇచ్చేస్తున్నాయి. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన ఏర్పాటుతో టూరిస్టులకు ఊరట లభించింది. ప్రత్యేక ఆఫర్లు ఇచ్చినా పర్యటకులు ఉండడానికి సిద్ధంగా లేమని అంటున్నారు . మరో మూడు నెలల వరకూ కశ్మీర్ పర్యాటకంలో నిస్తేజం తప్పదని స్థానికులు అంటున్నారు. అమర్‌నాథ్ యాత్రికులు సైతం వెనకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఘటనలో ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి చెందారు. బుధవారం రాత్రి చంద్రమౌళి మృత దేహానికి విశాఖ ఎయిర్ పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గురువారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చంద్రమౌళి ఇంటికి వచ్చి ఆయనకు నివాళులు అర్పించి చంద్రమౌళి భార్యను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేసింది. విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

## -మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది
## -కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రపంచ పటంలో పాకిస్థాన్ లేకుండా చెయ్యాలి

-ప్రధానమంత్రి ని కోరిన భారత్ సురక్ష సమితి నాయకులు



**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ పటంలో పాకిస్థాన్ దేశాన్ని లేకుండా చెయ్యాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని భారత్ సురక్ష సమితి నాయకులు కోరారు. భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోందన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తూ పాక్ కనుమరుగు అయ్యే రోజు చాల దగ్గర్లోనే ఉందని మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్ లో హింస చోటు చేసుకోవడానికి పాకిస్థాన్ కారణం అని ఆరోపించారు.అయితే పాక్ మాత్రం మేము అమాయకులం అని ప్రపంచాన్ని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నదని, ప్రపంచ దేశాలు మాత్రం పాక్ ఆడుతున్న నాటకాలను చూస్తున్నదని చెప్పారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడలేదన్నట్లుగా పాక్ వ్యవహరిస్తున్నదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెళ్ళి కాశీ నదం, చిట్లా గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమళ్లూ, వేముల దేవరజమ్, బండారి మల్లికార్జున్, బాషెట్టి దుబ్బారజం, కొత్తకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా


-జగిత్యాల డీఎస్పీ రఘు చందర్




**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదన్నారు. శనివారం డీఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్, ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని డి ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానలు , సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

# చిమ్మ చీకట్లో కాలనీలు పనిచేయని గ్రామపంచాయతీ సిబ్బంది

-ఈవో మాటలు బేకతర్ చేస్తున్న కొంతమంది సిబ్బంది.



**ఏప్రిల్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఏప్రిల్ 26 గంభీరావుపేట.**
గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో పాలకవర్గం పదవి కాలం పూర్తయి 16 నెలలు గడిచిపోవడంతో ప్రస్తుతం ఇన్చార్జి పాలన అధికారుల పర్యవేక్షణలో గ్రామపంచాయతీలు నడుస్తా ఉన్నాయి. గతంలో పాలకవర్గం ఉన్నప్పుడు ఏ సమస్య ఉన్న తక్షణం స్పందించే సిబ్బంది ప్రస్తుతం అధికారుల పాలన అవడంతో వారి మాటకు విలువ ఇవ్వడం లేదు గత రెండు రోజుల నుండి గంభీరావుపేట దోసెలగూడెం ఏడో వార్డ్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని గ్రామపంచాయతీ విద్యుత్ సిబ్బంది చంద్రం కు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడంతో చిమ్మ చీకట్లోనే టార్చ్ లైట్ వెలుగులో ప్రజలు బయటకు అవసరాలు తీర్చుకుంటున్నారు ఇకనైనా వెరిపై సంబంధించిన అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు మేలు చేసే విధంగా చూడవలసిందిగా కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఐపీఎల్ సందర్భంగా రాష్ట్రంలో జోరుగా క్రికెట్ బెట్టింగ్ దందా..



(మొదటి తరువాయి)

పడలేకపోతుంది. పల్లెల్లోకి కూడా ఈ విష సంస్కృతి పాకుతోంది. నిర్వాహకులు దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే,బెట్టింగ్ పెట్టిన వారు గంటల వ్యవధిలో వేల నుంచి లక్షల రూపాయలను నష్టపోతున్నారు. ఈ ఊబిలో చిక్కుకున్న మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది.

**ఆన్లైన్ బెట్టింగులతో జీవితాలు ఆగమాగం - బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపై తీసుకుంటున్న చర్యలేంటి?**
ఒక్కోసారి ప్రత్యేకంగా యాప్‌లను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఇందులో భాగస్వాములవుతున్నారు. ఏపీ, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటకకు చెందిన నిర్వాహకులు ఇక్కడ ఏజెంట్లను నియమించుకుని యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. గతంలో క్రికెట్ బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకున్న చాలా మంది సబ్ ఏజెంట్లుగా మారుతున్నారు. ఇందులో విద్యార్థులు, యువకులు, చిరుద్యోగులు, ఐటీ నిపుణులు ఉంటున్నారు. సంపన్నుల నుంచి సామాన్యులు, చిరువ్యాపారుల వరకు అంతా వీరి బారిన పడుతున్నారు.

**బెట్టింగ్ వలలో యువత**
బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటోంది. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్‌లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్‌లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది.

**బెట్టింగ్ పాల్పడకుండా తీసుకోవాల్సిన చర్యలు**
ఆరంభంలో మురిపించి తర్వాత నిండా ముంచేసే బెట్టింగ్‌కు దూరంగా ఉండాలంటే స్వీయ నియంత్రణే ముఖ్యం. బెట్టింగ్ చేసే నష్టాన్ని గుర్తెరిగి దాని జోలికి వెళ్లకుండా ఉండడం ఉత్తమం. యువతే దీని వలలో ఎక్కువగా చిక్కుకుంటున్న నేపథ్యంలో తల్లితండ్రులు వీరిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బెట్టింగ్‌లోకి దిగితే డబ్బులు నష్టపోవడమే కాదు పిల్లల భవిష్యత్తే అంధకారం అవుతుంది కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాలి. పోలీసులు ఎప్పటికప్పుడు బెట్టింగ్ ముఠాల ఆట కట్టిస్తున్నా తల్లితండ్రులు జాగ్రత్త వహించడమే చాలా కీలకం. ప్రజలు కూడా బెట్టింగ్ గురించి సమాచారం అందితే పోలీసులకు చేరవేయాలి. స్వచ్ఛంద సంస్థలు కూడా బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి చర్యలు తీసుకుంటేనే బెట్టింగ్ జాడ్యం సమాజం నుంచి కొంతైనా దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. యువత భవిష్యత్తుకు భరోసా లభిస్తుంది.

**బెట్టింగ్ వలలో చిక్కుకోకండి**
బెట్టింగ్ వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయి. ఈజీ మనీ ఆశతో తమ ఆస్తులను పోగొట్టుకుంటున్నారు తమ కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారు. క్రికెట్, రమ్మీ ఇలా వివిధ రకాల ఆటలతో బెట్టింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజలు క్రికెట్ బెట్టింగ్ కి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. క్రికెట్ బెట్టింగ్ ఆన్లైన్ ద్వారా మరియు లైన్ అనే పేరుతో, మరియు తమ తమ మధ్యలో ఒక రేట్ ఫిక్స్ చేసుకొని బెట్టింగ్ ఆడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ ముఖ్యంగా ఐపీఎల్ టైం లో భారీ ఎత్తున జరుగుతుంది. క్రికెట్ బెట్టింగ్ లో మ్యాచ్- టూ -



మ్యాచ్ వేయడం మరియు ఫ్యాన్సీ అనే పేరుతో బాల్-టూ-బాల్ వేయడం,వికెట్ పడుతుందా లేదా అనివేయడం ఫోర్,జీరో,సిక్స్,సింగల్ వెళ్తుందా లేదా అని వేయడం మరియు ఒక ఓవర్ కి ఎంత కొట్టగలరు అని వేయడం మరియు ఎవరు అత్యధిక పరుగులు చేస్తారు అని వేయడం,ఒక ఇన్నింగ్స్ కి ఎంత పరుగులు కొడతారని వేయడం,అత్యధిక వికెట్లు ఎవరు తీసుకుంటారు అని బెట్టింగ్ వేయడం జరుగుతుంది. బెట్టింగ్ యాప్స్ ఇల్లీగల్ అని తెలిసిన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మరియు ఇతర రాష్ట్రాలలో ఆన్లైన్ సైట్స్ నడుపుతున్నారు.వీటిపైన గవర్నమెంట్ చర్యలు తీసుకున్న చాలా ఆన్లైన్ సైట్స్ నడుస్తూనే ఉన్నాయి. బెట్టింగ్ ఆఫ్లైన్లో కూడా జరుగుతుంది వీళ్లను బుకిలని పిలుస్తారు బుకిలు చేసే పని ఏమిటి అంటే తాము బెట్టింగ్ ఆడే వాళ్ళ నుంచి ఏ టీం ఆడతారు అని సమాచారం తీసుకొని అలా ఇరువైపులా బెట్టింగ్ చేసే టీమ్లను ఎంత వేస్తారు అని సేకరించి తాము ఒక రేట్ ఫిక్స్ చేసుకొని ఆ రేట్ ప్రకారము గెలిచినా ఓడిపోయిన మనీ ట్రాన్స్ఫర్ చేస్తారు. బెట్టింగ్ లో రేషియో ప్రకారం మ్యాచులు ఆడిపించడం ఒక మ్యాచ్ కి 100 రూపాయల నుంచి కోటి రూపాయల వరకు వేయొచ్చు.ఆన్లైన్ లో ప్రజలు ఓడిపోతే ఆ సైట్లు ప్రజల ధనాన్ని తీసుకుంటాయి కానీ బెట్టింగ్ చేసే వాళ్ళు గెలిస్తే తాము అకౌంట్లు బ్యాన్ చేయడం కానీ బెట్టింగ్ వేసే వాళ్ళ ఫోన్లు ఎత్తకపోవడం సమాధానం ఇవ్వలేకపోవడం రేషియోలు ఎలా ఉంటాయి అంటే మీరు 100 రూపాయలు బెట్టింగ్ వేస్తే మ్యాచ్ యొక్క తీవ్రత అనుసరిస్తూ వందకు రెండు వందలు ఇవ్వడం లేదా ఆ పైతరహాలు 500,1000, 10000 ఇవ్వడం జరుగుతుంది ఇలా ఆశకు ప్రజలు బెట్టింగ్ వేస్తున్నారు. ఇక ఆఫ్లైన్ విషయానికి వస్తే లైన్ అనే పేరుతో బెట్టింగ్ లైన్ నడిపించే వ్యక్తి బుకీ అని పిలవగా తాను ఆ రేషియోలో ప్రకారం బెట్టింగ్ స్వీకరిస్తాడు తాను ఎంతో మందిని సంప్రదించి బెట్టింగ్ సేకరించి ఏ టీమ్స్ అనగా తీసుకొని బెట్టింగ్ నడిపిస్తుంటాడు తాను ఎందుకు కారణంగా 10% లేదా 20% కమిషన్ తీసుకొని గెలిచిన వారికి మనీ ట్రాన్స్ఫర్ చేస్తారు.ఐపీఎల్ బెట్టింగ్ సదస్సుగా చేసుకొని ఎంతో డబ్బు హవాలా రూపంలో సరఫరా అవుతుంది. ఐపీఎల్ బెట్టింగ్ లో ఎంతో పెద్ద మనుషుల హస్తాలు కూడా ఉంటాయి. బెట్టింగ్ వ్యవహారం పోలీస్ శాఖకు మరియు ఇతర శాఖలకు తెలిసే జరుగుతున్నాయి. బెట్టింగ్ని ఆసరా తీసుకొని వివిధ శాఖల అధికారులు కమిషన్లు,లంచాలు తీసుకొని వీటిని ప్రోత్సహిస్తునాయి. బెట్టింగ్ వల్ల ఎక్కువగా సంపాదించి అధికారులకు లంచాలు ఇచ్చి వీటిని నడుపుతున్నారు.వీటి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు మరియు ప్రభుత్వానికి విన్నపం. బెట్టింగ్ వల్ల యువత ఎన్నో అప్పులు చేస్తున్నారు. బెట్టింగ్ బానిసలై యువత తాము ట్రైన్ కి గురయ్యి అప్పులు ఎలా తీర్చాలో తెలియక దొంగతనాలకు,డ్రగ్స్క అలవాటు పడుతున్నారు. బెట్టింగ్ ఆడడం వల్ల తాము మ్యాచులు, ఫాన్సీలు ఓడిపోవడం వల్ల అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక తాము తమ కుటుంబాలకు తెలుపలేక సతమతమవుతూన్నారు, అప్పులు చేశామని తెలిస్తే తమ కుటుంబము యొక్క పరువు-ప్రతిష్టలు పోతాయని తాము ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు . ఇలా ఎన్నో సంఘటన జరిగాయి. బెట్టింగ్ ఆడడం వల్ల ఎన్నో గొడవలు జరుగుతున్నాయి ఆ గొడవల కారణం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.

**తాజాగా నీలగిరి ఎక్స్ ప్రెస్ బెట్టింగ్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది**

వనపర్తి లో అతి పెద్ద బెట్టింగ్ దందా సాగుతుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మొత్తాన్ని గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నారు కేటుగాళ్ళు.
వీళ్లు మొత్తం ముగ్గురు భాగస్వాములు,
వీళ్లల్లో ప్రధాన సూత్రధారి వనపర్తికి చెందిన వ్యక్తి గా మరో ఇద్దరూ మహబూబ్ నగర్ కి చెందిన వ్యక్తులుగా నీలగిరి ఎక్స్ ప్రెస్ గుర్తించింది.వనపర్తి లో వీళ్ళు బెట్టింగ్ దందా ప్రారంభించక ముందే వనపర్తి జిల్లాలో ఉన్న యువత చిన్న చిన్నగా బెట్టింగ్ ఆడేవాళ్లు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చిన తర్వాత ఆ చిన్నది కాస్త పెద్దగా అయిపోయింది.ఎంత పెద్దగా అంటే ఒక్క ఫ్యాన్సీ లక్ష రూపాయల నుంచి రెండు లక్షలు,ఐదు లక్షలు వరకు కూడా ఆడించడం జరిగింది.మ్యాచులు కూడా కాళీ ఒక్క మ్యాచ్ కి ఐదు లక్షలు, పది లక్షలు, ఇరవై లక్షలు కూడా ఆడ్పీయడం జరిగింది.దాని వలన ఎంతోమంది ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వ్యాపారులు గాని,వాళ్ళ తోటి స్నేహితులు గాని,ఉపాధ్యాయుల్లో గానీ,యువత గాని ఇప్పుడు ఒక్కొక్కరు సుమారుగా 10 లక్షల నుంచి కోటి, కోటి యాభై లక్షల వరకు అప్పుల పాలు అయ్యారు. ఇప్పటివరకు వనపర్తి లో వారి పై ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడమే ఆశ్చర్యనికి గురిచేస్తుంది. 2023 లో హైదరాబాద్ లో శంషాబాద్ ఎస్ఓటి అధికారులు ఓ వ్యక్తిని మియాపూర్ ఏరియాలో పట్టుకోవడం జరిగింది.పట్టుకున్నప్పుడు సుమారుగా 7 లక్షల రూపాయలు నగదు దొరకడం,లాప్టాప్, ఇతర ఫోన్లో స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత అతని పై కేసు నమోదు చేశారు. 2023 లో కేసు అయిన తర్వాత ఏ విషయంలో కూడా అతను నేరుగా ఎవరుతో కూడా డీల్ చేయటం లేదు.ఆ కేస్ ఎఫెక్ట్ అయితే రాజంపేట కి చెందిన ఒక వ్యక్తికి మరొకరు బినామిగా ఉన్నారూ అయితే ఇప్పుడు మొత్తము గుర్తు తెలియని వ్యక్తుల చేతుల మీదుగా నడుస్తుంది. గత ఐదు సంవత్సరాలుగా ఓ వ్యక్తి జనాలని మభ్యపెట్టి బెట్టింగ్ ఆడించేవాడు ఎలా అంటే ఓడిపోయిన వ్యక్తులని గోవాకి తీసుకెళ్లడం అక్కడ ఎంజాయ్ చేయించడం ఇక్కడ వనపర్తి లో కూడా రోజు తాగించడం మందుకి బానిసలని చేశాడు.వాళ్ల వీక్నెస్ ని పట్టుకున్నాడు,తాన బెట్టింగ్ ఆడి ఓడిపోయిన వాళ్ళ దగ్గర పది రూపాయల లెక్కని వడ్డీ తో కూడా వసూలు చేశారని చెప్పుకుంటారు! ఫైనాన్సర్లు,బెట్టింగ్ ఆడించేది కూడా ఇతని వల్లే వీళ్ళందరూ కలిసి వనపర్తి లో ఒక టీంగా ఏర్పడి చాలామంది జీవితాలతో ఆడుకుంటున్నారు ఇలా అమాయక యువతను మభ్యపెట్టి కొన్ని కోట్ల రూపాయల దందా సాగిస్తున్నారు.అయిన కూడా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.